# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 108 ప్రకాశం, ఆదివారం 18- 01 - 2026 పేజిలు : 4 వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


## మార్కాపురం జేసీ బాధ్యతలు స్వీకరణ..




క్రైమ్ కౌంటర్ న్యూస్...మార్కాపురం జిల్లా.... నూతనంగా ఏర్పడిన మార్కాపురం జిల్లా జాయింట్ కలెక్టర్ గా పులి శ్రీనివాసులు శనివారం తన ఛాంబర్లో బాధ్యతలు స్వీకరించారు. అంతకు ముందు కలెక్టరేట్కు చేరుకున్న శ్రీనివాసులుకు అధికారుల పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొని, శుభాకాంక్షలు తెలిపారు. గతంలో సిటీ కార్పొరేషన్ కమిషనర్ గా పనిచేసిన విషయం తెలిసిందే....

## నేరల నియంత్రణపై సమీక్ష.



క్రైమ్ కౌంటర్ న్యూస్.... మార్కాపురం జిల్లా..... గిద్దలూరు రూరల్ పోలీస్ స్టేషన్ లో శనివారం నేరాల నియంత్రణపై గిద్దలూరు రూరల్ సీఐ రామకోటయ్య ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాచర్ల ఎస్ఐ కోటేశ్వరరావు, కొమరోలు ఎస్ఐ నాగరాజు లకు సీఐ రామకోటయ్య రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు అరికట్టడంపై సూచనలు చేశారు. మైనర్లు ద్విచక్ర వాహనాలు నడపకుండా నిరోధించాలని, వాహనాలు ఇచ్చిన యజమానులకు భారీ జరిమానాలు విధించాలని ఆదేశించారు.....

## శ్రీకృష్ణదేవరాయలకు నివాళులు అర్పించిన బలిజ సంఘం నాయకులు



క్రైమ్ కౌంటర్ న్యూస్.... మార్కాపురం జిల్లా... పుట్టిన తేదీ.17 జనవరి 1471 మరణించిన తేదీ.17 అక్టోబర్ 1529 గిద్దలూరు పట్టణంలోని శ్రీకృష్ణదేవరాయలు విగ్రహానికి బలిజ సంఘం నాయకులు పూలమాలవేసి నివాళులు అర్పించారు. శనివారం పట్టణంలో బలిజ సంఘం నాయకులు జయంతి సందర్భంగా కుమ్మరంకట్ట సమీపంలోని శ్రీకృష్ణదేవరాయలుకు నివాళులు అర్పించినట్లు వెల్లడించారు. శ్రీకృష్ణదేవరాయలు కాలంలో ప్రజల కోసం ఎన్నో మంచి పనులను వారు స్మరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కమతం. శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి గోనుగుంట్ల. నరసింహారావు, శాశ్వత ప్రధాన కార్యదర్శి యల్లా శివ కోటేశ్వరరావు, గౌరవ సలహాదారులు ముద్దర్ల. శ్రీనివాసులు, దుత్తా బాల ఈశ్వరయ్య, అప్పిశెట్టి ఉదయ్ శంకర్. బిజెపి పట్టణ అధ్యక్షులు ఎంఎల్ఓ వెంకటేశ్వర్లు, కొండయ్య, ఎల్లా శ్రీనివాసులు, ఆశుల శ్రీనివాసులు, అబ్బు. ఓబయా, బొల్లు వాసు, అనప వెంకటేశ్వర్లు, బాలుడు, పుట్ట మహేశ్వర రావు, తిమ్మిశెట్టి రవి,పలువురు బలిజ సంఘం నాయకులు పాల్గొన్నారు.....

## తుమ్మలచెరువు షాది ఖానా నిర్మాణం ఎప్పుడు పూర్తి చేస్తారు ప్రభుత్వాన్ని ప్రశ్నించిన డాక్టర్ షేక్ మహబూబ్ వలి


క్రైమ్ కౌంటర్ న్యూస్...మార్కాపురం జిల్లా..... మార్కాపురం జిల్లా, తర్లుపాడు మండలం తుమ్మలచెరువు గ్రామంలో షాది ఖానా నిర్మాణం దశాబ్దకాలంగా పూర్తికాకపోవడంపై ఉమ్మడి జిల్లా మైనారిటీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ మేరకు 17-06-2026న తుమ్మలచెరువులో స్థానికులతో కలిసి పరిశీలన చేపట్టారు.

తర్లుపాడు మండలంలో అత్యధిక మైనారిటీ ముస్లిం సోదరులు నివసిస్తున్న గ్రామంగా తుమ్మలచెరువు గుర్తింపు పొందింది. ఇక్కడి ప్రజలు ప్రధానంగా రోజువారీ కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. అయితే, గ్రామంలో నిర్మాణంలో ఉన్న షాది ఖానా పనులు పదేళ్లకు పైగా పూర్తికాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ప్రభుత్వాలు మారుతున్నా షాది ఖానా నిర్మాణం మాత్రం 'ఎక్కడ వేసిన గొంగళి అక్కడే' అన్నట్టుగా ఉండిపోయిందని డాక్టర్ షేక్ మహబూబ్ వలి విమర్శించారు. ప్రస్తుతం షాది ఖానా ఆవరణ ముల్లకంపలు, చెత్తాచెదారంతో నిండిపోయి ఉందని తెలిపారు. మైనారిటీలకు అండగా ఉన్నామని చెప్పే ప్రభుత్వం మాటలకే పరిమితం కాకుండా వెంటనే షాది ఖానా నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా డాక్టర్ షేక్ మహబూబ్ వలి తర్లుపాడు మండల డిప్యూటీ ఎంపీపీడీవోకు వినతిపత్రాన్ని అందజేశారు.

ఈ కార్యక్రమంలో తర్లుపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ హుస్సేన్, తుమ్మలచెరువు గ్రామ పెద్దలు సయ్యద్ అమీర్, సయ్యద్ గౌస్, షేక్ షఫీ, కాంగ్రెస్ పార్టీ నాయకుడు షేక్ అబ్దుల్, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో గ్రామవాసులు పాల్గొన్నారు....



## అర్చక,పురోహితులకు పంచాంగములు వితరణ





క్రైం కౌంటర్ ప్రతినిధి టి నాగ బ్రహ్మం కందుకూరు రూరల్,శ్రీ సీతారామ ధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో కందుకూరు మండలంలోనికొండముడుసుపాలెం గ్రామంలోని శ్రీ శ్రీదేవి,భూదేవి సమేత శ్రీ ప్రసన్న చెన్నకేశవ స్వామి దేవస్థానంలో పరిసర ప్రాంత మండలాలలోని 60 మంది అర్చక,పురోహితులకు పంచాంగములను ఆలయ ప్రధాన అర్చకులు వాకాని శ్రీనివాసాచార్యులు, నారాయణం రాధాకృష్ణమాచార్యులు,సంస్థ ప్రతినిధి దీవి గాయత్రి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రవాస భారతీయులు రామిరెడ్డి వేంకటరామిరెడ్డి,హైమావతమ్మ కుటుంబ సభ్యుల ఆర్థిక సౌజన్యంతో పంచాంగములను పంపిణీ చేయడం చాలా సంతోషమన్నారు. దైవిక,శుభ,అశుభ కార్యక్రమాలలో హైందవ ధర్మంలో ప్రధానంగా ఉపయుక్తకరమైన పంచాంగములను అందించడం ముదావహమన్నారు. ఈ సంధర్భంగా దాతలకు,సంస్థ ప్రతినిధులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి దీవి అనంతాచార్యులు, అభ్యుధయ,పిన్నంరాజు వేణుగోపాల్,కందుకూరు కిషోర్ ఆచార్యులు,గణపతిరాజు నాగరాజు,కారంపూడి పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంత ఎత్తుకు ఎదిగినా మూలాలను మరచిపోవద్దు: సీఎం చంద్రబాబు



క్రైం కౌంటర్ న్యూస్, కాకినాడ జిల్లా, జనవరి 17: ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు శనివారం కాకినాడలో ప్రపంచంలోనే అతిపెద్ద గ్రీన్ అమోనియా పరిశ్రమకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ఇంధన రంగంలో ఇదో చారిత్రక మైలురాయిగా నిలవనుందని చెప్పారు. రాష్ట్రాన్ని గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా తయారు చేస్తామని తెలిపారు. రానున్న రోజుల్లో ప్రపంచం మొత్తం కాకినాడ వైపు చూస్తుందని తెలిపారు. మన సంస్కృతిని కాపాడుకుంటూ టెక్నాలజీని వాడుకోవాలని సూచించారు. మనం ఎంత ఎత్తుకు ఎదిగినా మూలాలను మరచిపోవద్దని చెప్పారు. ఆనాడు నాగార్జున ఫెర్టిలైజర్స్ (చీఖీజూ) ఏర్పాటులో దివంగత ఎన్టీఆర్ ఎంతో చొరవ చూపారని.. గ్రీన్ అమ్మోనియా భవిష్యత్‌లో పెను మార్పునకు నాంది పలుకుతుందని తెలిపారు. ఇక్కడి నుండి ఉత్పత్తి అయ్యే గ్రీన్ అమ్మోనియాను జర్మనీ, జపాన్, సింగపూర్ వంటి దేశాలకు ఎగుమతి చేయనున్నారని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. తద్వారా భారత్ ఒక గొప్ప ఇంధన ఎగుమతిదారుగా ఎదుగుతుందన్నారు. బొగ్గు వినియోగంతో పర్యావరణం దెబ్బతినడమే కాకుండా ప్రాణాలకు ప్రమాదం ఉంటుందని హెచ్చరించారు. ఎరువులు, పురుగు మందుల వినియోగం బాగా తగ్గించాలని, గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి పెంచాలని ప్రధాని మోదీ కోరుతున్నట్లు గుర్తు చేశారు. 2014లో తమ ప్రభుత్వం గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియాకు నాంది పలికిందని.. సన్ రైజ్ ఆంధ్రప్రదేశ్‌లో 20 పోర్టులు వస్తున్నాయని చెప్పారు. 2027 జూన్ నాటికి మొదటి ఉత్పత్తి ప్రారంభం అవుతుందని సీఎం చంద్రబాబు తెలిపారు. గ్రీన్ అమ్మోనియా పరిశ్రమ ఒక రకంగా చెప్పాలంటే ఏపీకి గేమ్ చేంజర్ అవుతుందన్నారు. సోలార్, విండ్, పంప్డ్ స్టోరేజీ.. మన రాష్ట్రానికి వరం వంటివని చెప్పారు. ఏపీలో పరిశ్రమలు పెట్టుకోవడానికి అనుకూలమైన ప్రాంతాలు ఎన్నో ఉన్నాయని.. 2047 నాటికి మన రాష్ట్రం స్వర్ణాంధ్రగా తయారవుతుందని తెలిపారు. ఈ పరిశ్రమ వల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా 2,600 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## బరువెక్కిన హృదయాలతో వలస బాట



క్రైం కౌంటర్ న్యూస్ :అమలాపురం/రాజమహేంద్రవరం/ఆత్రే యపురం/రావుపాలెం, జనవరి 17 సంక్రాంతి పండుగ మధుర క్షణాల ను గుర్తు పెట్టుకుని.. బరువెక్కిన హృదయాలతో లక్షల మంది ప్రజలు జిల్లా నలుమూలల నుంచి మళ్లీ నగరాలు, పట్టణాల బాట పట్టా రు. సంక్రాంతి పండు గను పురస్కరించుకుని నగరాలు, పట్టణాలకు చెందిన లక్షల మంది స్వగ్రామాలకు తరలివచ్చారు. గత ఐదు రోజు లుగా సంక్రాంతి ఉత్సవాల్లో కుటుంబీకులు పిల్లా పాపలతో ఎంతో సంతోషంగా గడిపారు. తమ కుటుంబీకులను బాధగా వీడుతూ మళ్లీ వలసెల్లిపోయారు. వేల సంఖ్యలో వాహనాల్లో ప్రజలు తిరుగు ప్రయాణం ఆరంభించడంతో శనివారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రధాన రహదారులు కిటకిటలాడాయి.

రైళ్లు..బస్‌లు రద్దీగా..

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుంచి ఎక్కువగా హైదరాబాద్, చెన్నై, బెంగళూరు తదితర ప్రధాన పట్టణాల్లో ఉపాధి నిమిత్తం ఉండే వారే ఎక్కువ.శనివారం సెలవు కావ డం..సోమవారం విధులకు హాజరు కావాల్సి ఉం డడంతో చాలా మంది నగరాలకు తిరుగు పయనమయ్యారు. దీంతో ప్రైవేట్ ట్రావెల్స్ యజమాన్యాలు నిలువుదోపిడీ చేస్తున్నాయి. ప్రస్తుతం తిరుగు ప్రయాణంలో స్లీపర్ బెర్తులు రూ.3500 నుంచి రూ.4 వేలు ధర పలుకుతుండగా సీట్లు అయితే రూ.2 వేలు వరకూ ధర పలుకుతుంది. ఒక్క కోనసీమ జిల్లా నుంచే ప్రస్తుత సంక్రాంతి సీజన్‌లో 80కు పైగా ప్రై వేట్ బస్సులు నడుస్తున్నప్పటికి ప్రయాణికులకు మాత్రం ఎంత ధర చెల్లించి కొందామనుకున్న సీట్లు దొరకని పరిస్థితులు శనివారం, ఆదివారం రోజుల్లో నెలకొంది. ఆర్టీసీ బస్సులు రద్దీగా ఉండ డంతో ఇతర ప్రయాణ మార్గాల వైపు వెళ్లారు.రాజమహేంద్రవరం నుంచి హైదరాబాద్ వెళ్లే విమాన ఛార్జీల ధరలు ప్రస్తుతం రెట్టింపు అయ్యాయి. కొంత మంది ద్విచక్రవాహనాల్లో వచ్చి పండుగ ముగించుకుని అదే వాహనాల్లో తిరుగుబాట పట్టారు. ఇప్పటికే రైల్వే ప్రత్యేక రైళ్లను, ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడుపుతోంది. అయినప్పటికీ వాట న్నింటికీ మించి సొంత, ప్రైవేటు వాహనాల రద్దీ అధికంగా ఉంది.ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో ఈసారి ఎలాంటి విషాదానికీ తావు లేకుండా సరదాగా సంక్రాంతి సాగడం మరిం త ఆనందాన్ని మిగిల్చింది. గోదారోళ్ల ఆప్యా యతలు, ఊసులను మూటగట్టుకొని చుట్టాలు ఇంటిదారి పట్టారు.మళ్లీ పెద్ద పండుగ వరకూ ఈ జ్ఞాపకాలను నెమరు వేసుకొంటూ క్షేమం గా వెళ్లి రండి మరి! ఆయ్!!చార్జి పెంచితే డయల్ 92816 07001


ఈ సారి తెలంగాణ, ఆంధ్రా ఆర్టీసీలు ప్రత్యేక సర్వీసులు తగ్గించాయి. ఇది ప్రైవేటు ఆప రేటర్లకు మరింత కలిసొచ్చింది. విమాన చార్జీ లతో సమానంగా వసూలు చేస్తున్నారు. టికెట్‌పై 50 శాతం అదనంగా తీసుకోడానికి ప్రభుత్వం అనుమతించింది. అయితే అంతకు మించి ఇష్టానుసారం టికెట్ ధరలు ఉంటు న్నాయి. నిబంధనలను ఉల్లంఘిస్తూ దోపిడీ చేస్తున్న ట్రావెల్స్ వివరాలను ఆధారాలతో సహా 92816 07001 నెంబరుకు తెలియ జేయాలని రవాణా శాఖ కమిషనర్ మనీష్ కుమార్ సిన్హా ఇప్పటికే సూచించారు.

అమావాస్య ఎఫెక్ట్

అమలాపురం రూరల్, జన వరి 17 : అసలే ఆదివారం.. ఆపైన మౌని అమావాస్య. దీంతో సంక్రాంతి పండు గకు స్వగ్రామాలకు వచ్చిన వారు శనివారం ఉదయం నుంచి తిరుగు ప్రయాణాలు చేపట్టారు. దీంతో బస్‌లు, రైళ్లు ప్రయాణి కులతో కిక్కిరిసిపోయాయి.బస్సులో సీటు దక్కించుకునేందుకు ప్రయాణికులు ఫీట్లు చే యాల్సి వచ్చింది.అమావాస్య అయినా ఆది వా రం తిరుగు ప్రయాణాలు ఎక్కువగా ఉండే అవకాశం ఉందని అధికారులే చెబుతున్నారు

## తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలి

కర్నూలు న్యూసిటీ, జనవరి 17: రానున్న వేసవి కాలంలో నగరంలో తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని నగర పాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. శనివారం అశోక్‌నగర్‌లోని నీటి శుద్ధి కేంద్రాన్ని అకస్మికంగా తనిఖీ చేశారు. నీటిశుద్ధిప్రక్రియలో ఉపయోగించే ఫెర్రిస్ ఆలమ్, లిక్విడ్ క్లోరిన్ గ్యాస్ సిలిండర్ల వినియోగంపై జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఎలక్ట్రికల్ మీటర్లు, స్క్రాబ్ యూనిట్‌ను పరిశీలించి, భద్రతాపరంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. స్టాక్ నిల్వ పట్టికలు, సిబ్బంది హాజరు పట్టికలను పరిశీలించి లోపాలకు ఆస్కారం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. తాగునీటి సరఫరా వ్యవస్థపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని, లీకేజీ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎస్.ఎస్.ట్యాంకులో 0.15 టీఎంసీ సుంకేసుల ప్రాజెక్టులో 1.2 టీఎంసీ నీటి నిల్వలపై ఎప్పటికప్పుడు జలవనరుల శాఖతో సమన్వయం చేసుకోవాలన్నారు. గాజులదిన్నె ప్రాజెక్టులో 1 టీఎంసీ నీటి నిల్వ చేసుకునేలా జలవనరుల శాఖ అధికారులతో కలిసి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ రమణమూర్తి, ఎంఈ మనోహర్ రెడ్డి, డీఈఈ గిరిరాజ్, ఏఈ జనార్దన్, ఇన్‌చార్జి కేశవ్, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.



# దోషులను శిక్షించాలి



క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,పల్నాడు జిల్లా మాచవరం మండలం లోని పిన్నెల్లి గ్రామంలో టీడీపీ కార్యకర్తలు ఇనుప రాడ్లతో విచక్షణారహితంగా దాడికి తెగుబడటంతో వైఎస్సార్ సీపీకి చెందిన దళిత కార్యకర్త మండా సాల్మన్ (55) తీవ్రంగా గాయపడి ఆరు రోజుల పాటు మృత్యువు తో పోరాడి గురు వారం మృతి చెందిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సాల్మన్ మృతికి కారణమైన దోషులను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని. సాల్మన్ కుటుంబానికి న్యాయం చేయాలని. రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గం వైయస్ఆర్ సీపీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ ఆదేశాల మేరకు నెల్లూరు జిల్లా కేంద్రం వీఆర్సీ సెంటర్ వద్ద కొవ్వొత్తుల నిరసన కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో కందుకూరు నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు దగ్గు మాటి కోటయ్య, జిల్లా అధికార ప్రతినిధి ముప్పవరపు కిషోర్, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు బిల్లా రమణయ్య, కందుకూరు గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు యరమాల నాగభూషణం, కందుకూరు పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు చనమాల కోటేశ్వరరావు( రామారావు ) పాల్గొన్నారు.

## సందడిగా పర్యాటక స్థలాలు



క్రైం కౌంటర్ న్యూస్ , జనవరి 17 లాసగిరి పర్యాటకులతో శనివారం కిక్కిరిసిపోయింది. సంక్రాంతి సెలవులకు విశాఖపట్నం వచ్చినవారు పిల్లలతో కలసి పర్యాటక ప్రాంతాల సందర్శన కార్యక్రమం పెట్టుకోవడంతో జంతుప్రదర్శనశాల, కైలాసగిరి, సాయంత్రం ఆర్‌కే బీచ్, రుషికొండ బీచ్‌లు సందడిగా కనిపించాయి. ఎక్కువ మంది సొంత వాహనాల్లో రావడంతో కైలాసగిరిపై కొద్దిసేపు ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. కొండపై తెలుగు మ్యూజియం కోసం వేసిన మట్టి రోడ్డులోచాలా వాహనాలకు పార్కింగ్ సదుపాయం ఇవ్వడంతో కొంత వెసులుబాటు కలిగింది. బీచ్‌లో శనివారం కూడా పలువురు పిల్లలు గాలిపటాలు ఎగరేస్తూ గంతులేశారు.కేంద్ర కారాగారంలోని వివిధ చిన్న తరహా పరిశ్రమల్లో తయారుచేసిన ఉత్పత్తుల విక్రయాల ద్వారా 2025 జనవరి నుంచి డిసెంబరు వరకూ సుమారు రూ.1.42 కోట్లు వచ్చినట్టు సూపరింటెండెంట్ మహేశ్‌బాబు తెలిపారు. స్టీలుతో రూపొందించిన బీరువాలు, అల్మరాలు, బెంచీలు, కుర్చీల విక్రయాల ద్వారా సుమారు రూ.85 లక్షలు, మగ్గాలపై నేసిన వస్త్రాల ద్వారా రూ.13 లక్షలు, బేకరీ ఐటమ్స్ ద్వారా రూ.13 లక్షలు, ఇంకా కూరగాయల విక్రయాల ద్వారా రూ.3.9 లక్షలు వచ్చినట్టు ఆయన చెప్పారు. అలాగే డెయిరీ నుంచి రూ.15.2 లక్షలు, సెమీ ఓపెన్ ఖైదీలు తయారుచేసిన వివిధ వస్తువుల విక్రయం ద్వారా రూ.12.6 లక్షలు వచ్చినట్టు చెప్పారు.సరుకు రవాణాలో విశాఖపట్నం పోర్టు మరో రికార్డు నెలకొల్పింది. ఈ ఆర్థిక సంవత్సరం (2025-26)లో కేవలం 289 రోజుల్లో (ఈ నెల 14వ తేదీ నాటికి) 70 మిలియన్ టన్నుల (7,01,74,002) సరుకు రవాణా చేసింది. పోర్టు ఏర్పాటైన 92 ఏళ్లలో ఏనాడూ ఇంత తక్కువ వ్యవధిలో ఆ స్థాయిలో సరుకు రవాణా జరగలేదు. ఈ 70 మిలియన్ టన్నుల లక్ష్యం చేరడానికి 2024-25లో 316 రోజులు పట్టగా, 2023-24 ఆర్థిక సంవత్సరంలో 320 రోజుల సమయం తీసుకుంది. వాటిని అధిగమిస్తూ ఈ ఏడాది కేవలం 289 రోజుల్లోనే ఆ లక్ష్యం అధిగమించింది.జేఈఈ మెయిన్స్ మొదటి దశ ప్రవేశ పరీక్షలు ఈనెల 21 నుంచి 24వ తేదీ, తిరిగి 28 నుంచి 30వ తేదీ వరకూ జరగనున్నాయి. ఈనెల 21 నుంచి 29వ తేదీ వరకూ బీటెక్‌లో ప్రవేశాల కోసం పేపర్-1, 30న ఆర్కిటెక్చర్ కోర్సులో ప్రవేశాలకు పేపర్-2 పరీక్ష నిర్వహిస్తున్నారు. ఐఐటీలు/ఎన్‌ఐటీల ప్రవేశ ప్రక్రియలో భాగంగా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) ఏటా రెండు దఫాలు మెయిన్స్ పరీక్షలు నిర్వహిస్తుంటుంది. నగరంలోని చినముషిడివాడలోని ఐయాన్ డిజిటల్ 1, 2 సెంటర్లు, షీలానగర్‌లోని ఐయాన్ డిజిటల్‌లో ఈ పరీక్షలు పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో జరుగుతాయి. ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో సుమారు ఆరు వేల మంది విద్యార్థులు ఈ పరీక్షలు రాయనున్నారు. ప్రతిరోజు ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకూ, తిరిగి మూడు నుంచి సాయంత్రం ఆరు గంటల వరకూ పరీక్షలు నిర్వహిస్తారు. 21వ తేదీన జరగనున్న పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు హాల్‌టిక్కెట్లు డౌన్‌లోడ్ చేసుకునేందుకు శనివారం నుంచి అవకాశం ఇచ్చారు. ఉదయం, మధ్యాహ్నం పరీక్షకు రెండు గంటల ముందుగా అభ్యర్థులు కేంద్రాలకు చేరుకోవాలని నిర్వాహకులు సూచించారు. పరీక్షలకు సంబంధించి అభ్యర్థులు పాటించాల్సిన విధానాలను హాల్‌టిక్కెట్‌లో పొందుపరిచారు. కాగా రెండో సెషన్ ప్రవేశ పరీక్షలు ఏప్రిల్ తొలి వారంలో జరుగుతాయి.




క్రైమ్ కౌంటర్ న్యూస్...విజయవాడ: ఏపీ లిక్కర్ అక్రమ కేసులో అరెస్టు అయిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ,ని విజయవాడ జిల్లా జైలు నందు పరామర్శించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి అన్నా రాంబాబు , మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కె వి రమణారెడ్డి ....

## బొట్లగూడూరు ఘటనకు ఖండన దోషులను కఠినంగా శిక్షించాలి

– కందుకూరు రజక సంఘం



క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,పామూరు మండలం లోని బోట్లగూడూరు గ్రామంలో చీమలదిన్నే మహేష్ అనే రజకుడుపై జరిగిన అమానుష సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు కందుకూరు రజక సేవా సంఘం ఒక ప్రకటనలో తెలిపారు.పొట్టకూటి కోసం ఆటో నడుపుకుంటూ జరిగిన చిన్న పొరపాటుకు మహేష్ ను చట్టాన్ని చేతిలోకి తీసుకొని బొట్లగూడూరు,నడిబొడ్డున బట్టలు ఊడదీసి,,, కరెంటు స్తంభానికి కట్టివేసిన కుల దురహంకారులు,, సమాజ కంఠకులు, బలిసి కొట్టుకుంటున్న మూర్ఖపు పెత్తందారులను కఠినంగా శిక్షించాలని ఆ సంఘం నాయకులు భీమవరం బుచ్చయ్యతో పాటు పలువురు పేర్కొన్నారు. దుండగులు అహాన్ని చూపించుకుంటూ పొరపాటు అని గ్రహించకుండా కులం పేరుతో దూషిస్తూ అమానుషంగా కాళ్లతో,కర్రలతో, చెప్పులతో,మందు సీసాలతో కొట్టడాన్ని తీవ్రంగా ఖండించారు,చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకున్న దోషులను వెంటనే అరెస్టు చేయాలని, బాధితుకి బాధితునికి న్యాయం చేయాలని కందుకూరు రజక సంఘం నాయకులు భీమవరపు బుచ్చయ్య సిహెచ్ శ్రీనివాసులు, కొచ్చర్ల మాలకొండయ్య తదితరులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.


## ఘనంగా సంక్రాంతిసంబరాలు

పోటీలలో విజేతలకు!బహుమతులు ఇంటూరి అవినాష్, సందీప్



క్రైం కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి వలేటివారిపాలెం, మండలం లోని శాఖవరం గ్రామంలో సంక్రాంతి సంబరాలు వైభవంగా ముగిశాయి. పండుగ వేడుకల్లో భాగంగా తెలుగుదేశం పార్టీ యువత ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు, ట్రాక్టర్ రివర్స్ పోటీలు, మ్యూజికల్ చైర్స్ నిర్వహించారు. చివరిగా చిన్నారులు ప్రదర్శించిన భరతనాట్యం విశేషంగా ఆకట్టుకుంది. చివరగా జరిగిన బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కుమారులు అవినాష్, సందీప్ లు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వివిధ పోటీల్లో విజేతలకు వారు బహుమతులను అంద జేశారు.ఈ కార్యక్రమంలో శాఖవరం గ్రామం తెలుగు యువత, మహిళలు పాల్గొన్నారు.

## ప్రపంచ దేశాలకు హెచ్చరిక జారీచేసిన ట్రంప్



క్రైం కౌంటర్ న్యూస్ , జనవరి 17అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా ప్రపంచ దేశాలకు మరోసారి టారిఫ్ ల హెచ్చరికలు చేశారు. గ్రీన్ లాండ్ ను ఎలాగైనా తీసేసుకుంటామని ఇప్పటికే స్పష్టం చేసిన ట్రంప్.. ఈ విషయంలో తమతో విభేదించే దేశాలకు టారిఫ్ లతో బదులిస్తామని వార్నింగ్ ఇచ్చారు. అమెరికా జాతీయ భద్రత విషయంలో గ్రీన్ లాండ్ చాలా కీలకమని, అయితే సులువుగా, కాకపోతే కఠిన పద్ధతిలోనైనా దానిని స్వాధీనం చేసుకోవడం తప్పనిసరి అని స్పష్టం చేశారు. ఈ ఆక్రమణను వ్యతిరేకిస్తే సహించబోనని చెప్పారు.ప్రపంచ దేశాలను ఉద్దేశించి ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేసినప్పటికీ పరోక్షంగా డెన్మార్క్ ను నేరుగా హెచ్చరించినట్లు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. గ్రీన్ లాండ్ ను అమెరికా ఆక్రమించుకోవాలని చూడడాన్ని డెన్మార్క్ మొదటినుంచీ వ్యతిరేకిస్తున్న విషయం తెలిసిందే.

## రిసెప్షన్ వేడుకలో పాల్గొన్న.. డాక్టర్ ఉగ్ర





**పామూరు , జనవరి 17, క్రైం కౌంటర్** పామూరు పట్టణంలోని అనిల్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో జరిగిన కీర్తిశేషులు షేక్ బాలేరహంతూ సాహెబ్ కుమారుడు రహిమాన్ కుమార్తె షేక్ సిమ్రాన్మరియు అనీష్ పెళ్లి రెసెప్షన్ కార్యక్రమం లో పాల్గొని పెళ్లికూతురు సిమ్రాన్ పెళ్లి కుమారుడు అనీష్ లను ఆశీర్వదించిన ప్రకాశం జిల్లా టీడీపీ అధ్యక్షులు కనిగిరి శాసన సభ్యులు ముక్కు ఉగ్రనరసింహ రెడ్డి గారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న పామూరు టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు బొల్లా నరసింహరావు,కనిగిరి ఏ ఏం సి వైస్ చైర్మన్ పాలపర్తి వెంకటేశ్వర్లు , పామూరు సింగల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామి రెడ్డి, పామూరు పి ఏ సీ ఎస్ చైర్మన్ హరిబాబు, మండల ప్రధాన కార్యదర్శి హాజిగౌస్, శంసుర్, పెళ్లికుమారుడి తండ్రి ఆరీఫ్ ముల్ల,గౌస్ బాషా, ఆర్ ఆర్ రఫీ,కుటగుల్లా నాయబ్ రసూల్, మోబినా మౌలాలి, కావేరి రసూల్.కోడిగుంపల నాయబ్ రసూల్,పత్తు మస్తాన్,చిన్న హాజమలాన్, మరియు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## వాహనాలు తనిఖీ





**ఒంగోలు క్రైశీ కౌంటర్ ప్రతినిధి ప్రతినిధి,** నగరములో వాహనాల తనిఖీ ట్రాఫిక్ అధికారులు చేపట్టారు. మోటార్ సైకిల్ పై సరైన ధ్రువపత్రాలు లేకుండా తిరుగుతున్న వాహనాలను తనిఖీ చేశారు. మద్యం సేవించి వాహనాల నడిపి ఉన్నవారు ఎవరైనా ఉన్నారా అని పరిశీలింఛారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఒంగోలు పట్టణంలో ఇటీవల కాలంలో యువత మద్యం సేవిస్తూ వాహనాలు నడుపుతున్న సంఘటనలు జరుగుతున్నాయని అన్నారు. ఈ నేపథ్యంలో పట్టణంలో తనిఖీలు చేపట్టడం జరుగుతుందని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పలుచోట్ల తనిఖీలను నిర్వహించటం చేస్తామని తెలిపారు .నెల్లూరు బస్టాండ్ సెంటర్లలో ట్రాఫిక్ అధికారులు తనిఖీలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ వెంకట్రావు, హెూంగార్డు వెంకటయ్య పాల్గొన్నారు.

## యువ క్రీడాకారులకు ప్రోత్సాహం

**క్రైం కౌంటర్ న్యూస్ :** కర్నూలు స్పోర్ట్స్, జనవరి 17 : క్రీడల అభివృద్ధికి కృషి చేస్తూ యువ క్రీడాకారులను ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తామని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేశ్ అన్నారు. నగరంలోని ఎస్టీబీసీ కళాశాల మైదానంలో శనివారం టీజీవీ, లక్కీటూ వెంకటేశ్వర్లు యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంటు ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీజీ వెంకటేశ్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ నగరంలో క్రీడల అభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలు చేపట్టామన్నారు. క్రికెట్ పోటీలలో 80 జట్లు పాల్గొనడం విశేషమని అన్నారు. యువతను క్రీడల్లో ప్రోత్సహించడమే ధ్యేయంగా టీజీవీ, లక్కీటూ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. పరిశ్రమల శాఖ మంత్రి, తన తనయుడు టీజీ భరత్ పేరు మీద మొదటి బహుమతి రూ.లక్ష, రెండో బహుమతి రూ.50 వేలును నిర్వాహకులు ఏర్పాటు చేయడం హర్షణీయమని అన్నారు. కార్యక్రమంలో పోటీల నిర్వాహకుడు లక్కీటూ గోపి తదితరులు పాల్గొన్నారు.

## ఏఎం గ్రీన్ అమ్మోనియా ప్లాంట్ శంకుస్థాపనలో సీఎం చంద్రబాబు



**క్రైం కౌంటర్ న్యూస్ , జనవరి 17** గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా, గ్రీన్ మిథనాల్, గ్రీన్ మోలిక్యులర్స్. గ్రీన్ ఎనర్జీ అంటే ప్రపంచమంతా కాకినాడ వైపు చూస్తుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఎన్టీఆర్ ఒక ప్పుడు ఈ ప్రాంతంలో పర్యటించినప్పుడు ప్రజ ల కోరిక మేరకు ఎన్ఎఫ్సీఎల్ ద్వారా గ్రే అమ్మోనియా తయారీ ప్రోత్సహించగా.. ఇప్పుడు గ్రీన్ అమ్మోనియా దిశగా అడుగులు పడడం ఓ చరిత్ర అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. కాకినాడలో శనివారం ఏఎం గ్రీన్ అమ్మోనియా ప్లాంట్కు సీఎం చంద్రబాబు,డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్లు మధ్యాహ్నం 2.30 గంటలకు ప్లాంట్కు కాంక్రీట్ మిషన్ స్విచ్ఛాన్ చేసి శం కుస్థాపన చేశారు. అనంతరం 3డీ మోడల్ ప్లాంట్ నమూనా పరిశీలించారు. అనంతరం నిర్వహించిన సభలో ప్రసంగించారు. సీఎం చంద్రబాబు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఏఎం కంపెనీ చైర్మన్ చలమలశెట్టి అనిల్,మరో భాగస్వామి కొల్లి మహేష్ కలిసి గ్రీన్ అమ్మోనియా ప్లాం ట్ ను కొత్త ఆలోచనతో ముందుకు తీసుకెళ్తున్నా రని కొనియాడారు. 2027 జూన్ నాటికి ఇక్కడ ప్లాంట్ ద్వారా మొదటి విడత ఉత్పత్తి పక్రియ ప్రారంభించనున్నారన్నారు. చరిత్ర తిరగరాయడంలో తెలుగువారు ముందుండడం అభినందనీయం అని కొనియాడారు. ప్రపంచం మొత్తం బొగ్గు, చమురు, గ్యాస్ వనరులపైనే ఆధారపడి ఉన్నాయని, దీని వల్ల పర్యావరణానికి హాని కలుగుతోందని, సముద్రంలో మార్పులు చోటు చేసుకుని తీరప్రాంతం కోతకు గురవుతుంద న్నారు. 2016లో తాను సీఎంగా ఉన్నప్పుడు చల మలశెట్టి అనిల్ పంప్డ్ స్టోరేజీ ప్లాంటు అను మతికి వచ్చారని, సూపర్ ఐడియా అని అను మతిచ్చి ప్రోత్సహించానని గుర్తు చేశారు. మధ్య లో చిన్న చిన్న ఒడిదుడుకులు ఎదు ర్కొన్నా తట్టుకుని నిలబడడం వల్లనే అనిల్ విజేత కాగలిగాడన్నారు.ప్రస్తుతం నిర్మిస్తున్న అమ్మోనియా ప్లాంట్ నిర్మాణానికి ప్రపంచంలో అత్యుత్తమైన వారిని తీసుకున్నారని కొనియా డారు. కాకినాడలో ఈ కంపెనీ రెండు గిగ్వాట్ల గ్రీన్ ఎనర్జీని ఉత్పత్తి చేయనుందన్నారు. గ్రీన్ కో ఇక్కడ 10 బిలియన్ల డాలర్లు పెట్టుబడిగా పెట్టాలనే పెద్ద ఆలోచనతో ఉందన్నారు. 2029- 30కి అనిల్ పెద్ద ప్లాన్ చెప్పారన్నారు. కాకినాడ హెూప్ఐలాండ్లో శాటిలైట్ లాంఛింగ్ సెంటర్ ఏర్పాటుకు అనిల్ సిద్ధమని తనకు చెప్పడం ఆశ్చర్యం కలిగించిందన్నారు. గ్రీన్ హైడ్రోజన్ , అమ్మోనియం తయారీకి ఏఎం గ్రీన్ ముందుకు రావడంతో ఎక్కువగా ఆనం దంగా ఉండే వ్యకి పవన్కల్యాణ్ అని సీఎం అన్నారు. డిప్యూటీ సీఎం పవన్ మాట్లాడుతూ గ్రీన్ అమ్మోనియా ప్లాంట్ శంకుస్థాపనకు రావడం ఆనందంగా ఉందన్నారు. అనిల్ గురించి చాలా ఏళ్లగా తెలు సని..చేతిలో డబ్బులు లేకపోయినా ఏదో సాధించాలనే సంకల్పంతో ముందుకెళ్లారని కొనియాడా రు. కాకినాడలో పుట్టి పెరిగి ఈ స్థాయికి ఎదగడం అభినందనీయమన్నారు.495 ఎకరాల్లో 1.50 మిలియన్ టన్నుల సామర్థ్యంతో గ్రీన్ అమ్మోనియా ప్లాంట్ ఏర్పాటవుతోందని.. తద్వా రా కాకినాడకు రూ.15,600 కోట్లు పెట్టుబడులు వచ్చినట్లయిందన్నారు. ఎరువులు,విద్యుత్ త యారీలో కాలుష్యాన్ని తగ్గించేందుకు గ్రీన్ఎనర్జీ, గ్రీన్ అమ్మోనియా దోహదం చేస్తాయన్నారు. పిఠాపురం ప్రాంతంలో సముద్రం తరచూ ముం దుకు వచ్చి తీవ్ర నష్టం జరుగుతోందని, పర్యావరణ సమతుల్యత దెబ్బతినడం వలనే ఇలా జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్యేలు కొండ బాబు, పంతం నానాజీ, ఎమ్మెల్సీలు కర్రి పద్మశ్రీ, పేరాబత్తులు రాజశేఖరం, కలెక్టర్ అపూర్వభరత్, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ పాల్గొన్నారు.

ఇది నా కమిట్మెంట్..

నేను వచ్చే హెలికాప్టర్ మొరాయించింది.. రావడం ఆలస్యమవుతుండడంతో వర్చువల్గా శంకుస్థాపన చేయ వచ్చు.. కానీ చారిత్రక కార్యక్రమం కావడంతో హెలికాప్టర్ తెప్పించుకుని వచ్చా. ఇది తమ కమిట్మెంట్ అని సీఎం చంద్రబాబు గుర్తుచేశారు.

గోదావరి జిల్లాల్లో సరదాగా సంక్రాంతి

గోదావరి జిల్లాలో సంక్రాంతి పండగ సరదాగా సాగింది.. జగ్గన్నతోట ప్రభల తీర్థ ఉత్సవాలు వైభవంగా జరిగాయి. సంప్రదాయాలు, సంస్కృతిని గుర్తు చేయడానికి ఈ విధంగా ఉత్సవాలు జరుపుకోవాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకుంటూనే టెక్నాలజీని తీసుకొస్తు న్నాం అని వివరించారు. రోడ్లు అన్నీ బాగు చేస్తున్నామన్నారు. కాకినాడ సిటీ, కాకినాడ రూరల్ ఎమ్మెల్యేల పేర్లను పలుకుతూ ఇద్దరూ వెంకటేశ్వరరావులే అని చమత్కరించారు.

## జాతీయ రహదారిలో పారిశుద్ధ్య పనులపై వివాదం



**క్రైం కౌంటర్ న్యూస్ , జనవరి 17** విజయవాడ) : 'వనరులు లేక అల్లాడుతున్నాం. మీరు బాధ్యత తీసుకోండి. శానిటేషన్ నిర్వహణ మా ఒక్కరి వల్ల కాదు. మీరు తోడ్పాటు అందించకపోతే కష్టం. కనీసం మీరు మా గ్రామాల్లో వసూలుచేస్తున్న బిల్డింగ్ ఫీజులు, జరిమానాల్లో సగం మాకు కేటాయించండి. లేకపోతే శానిటేషన్ను ముందుకు తీసుకెళ్లలేం. పనులు చేయలేం..' అంటూ సీఆర్డీఏ అధికారులకు ఎన్హెచ్-16పై వీఐపీ కారిడార్ గ్రామ పంచాయతీలు అల్టిమేటం జారీ చేశాయి. ఆర్థిక ఇబ్బందులు, పరిమిత యాంత్రిక వనరులు, పారిశుధ్య కార్మికుల కొరత వంటి సమస్యలతో అల్లాడుతున్న పంచాయతీలకు వీఐపీ కారిడార్లో శానిటేషన్ బాధ్యతలను నిర్వహించటం భారంగా మారుతోంది. దీంతో పంచాయతీలు తమ డిమాండ్లను సీఆర్డీఏ ముందుపెట్టాయి. కలెక్టర్ లక్ష్మీశకు కూడా సమస్యలు చెప్పుకొన్నాయి.

సిబ్బంది లేక ఇబ్బందులు

ఎయిర్పోర్టు కారిడార్ (వీఐపీ కారిడార్) శానిటేషన్ నిర్వహణ విషయంలో పంచాయతీలు సమస్యలు ఎదుర్కొంటున్నాయి. 16వ నెంబర్ జాతీయ రహదారిపై ఎయిర్పోర్టు నుంచి రామవరప్పాడు రింగ్రోడ్డు వరకు దాదాపు 15 కిలోమీటర్ల మేర ఈ వీఐపీ కారిడార్ ఉంది. ఇక్కడ గ్రీనరీ మెయింటినెన్స్ బాధ్యతలను అమరావతి అభివృద్ధి సంస్థ (ఏడీసీఎల్) చూస్తుండగా, శానిటేషన్ బాధ్యతలను మాత్రం స్థానిక పంచాయతీలకే అప్పగించారు. రామవరప్పాడు, ప్రసాదంపాడు, ఎనికేపాడు, నిడమానూరు, గూడవల్లి, కేసరపల్లి పంచాయతీలు ఈ బాధ్యతలు నిర్వహిస్తున్నాయి. ఉదయం 6 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి రాత్రి 10 గంటల వరకు రెండు షిఫ్టుల్లో శానిటేషన్ పనులు చేస్తుంటారు. దాదాపు 15 కిలోమీటర్ల పొడవున రెండువైపులా జాతీయ రహదారిని శుభ్రం చేయటం పంచాయతీల పరిధిలో పనిచేసే పారిశుధ్య సిబ్బందికి భారంగా మారింది. సొంత నిధులు కానీ, మొన్నటి వరకు ఇచ్చిన 15వ ఆర్థిక సంఘం నిధులు కానీ సరిపోని పరిస్థితి ఏర్పడింది. అలాగే, పంచాయతీల్లో సిబ్బంది కొరత అధికంగా ఉంది. అదనంగా తీసుకోవాలనుకుంటే ఇబ్బందులే ఏర్పడతాయి. శానిటేషన్ అంటే ఊడ్చటమే కాదు. జాతీయ రహదారిపై పేరుకున్న దుమ్మును తొలగించాలి. డ్రెయిన్లను శుభ్రం చేయాలి. వాక్యూమ్ క్లీనర్లు, డోజర్లు, డ్రెయిన్ క్లీనింగ్ యంత్రాలతో పాటు జేసీబీలు కూడా కావాలి. ఇవన్నీ లేకపోవటం వల్ల వీఐపీ కారిడార్లో పూర్తిస్థాయిలో శానిటేషన్ను సక్రమంగా నిర్వహించలేని పరిస్థితి ఏర్పడింది. వీఐపీ కారిడార్లో కార్పొరేషన్ స్వీపింగ్ యంత్ర వాహనాన్ని నడుపుతున్నారు. ఇది కేవలం సెంట్రల్ డివైడర్కు రెండువైపులా మాత్రమే శుభ్రం చేస్తుంటుంది. అది కూడా అరకొరగానే. నూటికి 95 శాతానికిపైగా పంచాయతీల్లో పారిశుధ్య సిబ్బందే ఈ పనులు చేస్తున్నారు. తగినంత సిబ్బంది లేకుండా పనులు చేస్తుండటంతో ఎక్కడ పడితే అక్కడ మట్టి, దుమ్ము ఉంటోంది. దీనికితోడు వరిగడ్డి ట్రాక్టర్ల కారణంగా చెత్త పోగవుతోంది. ఇన్ని సమస్యల మధ్య పరిమిత వనరులతో పనిచేయలేమని పంచాయతీలు అల్టిమేటం జారీ చేయటంతో సీఆర్డీఏ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి.

## నిబంధనలకు విరుద్ధంగా.. రూ.వందల్లో వసూలు

**క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 17,**అహెూబిలం ఆలయంలో పార్వేటోత్సవం ఘనంగా ప్రారంభమైంది. ఈ వేడుకలో పాల్గొనడానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తున్నారు. ఈ క్రమంలో భక్తుల రద్దీని ఆసరాగా చేసుకుని టోల్గేట్ నిర్వాహకులు నిబంధనలకు విరుద్ధంగా, ఇష్టారాజ్యంగా అధిక మొత్తంలో టోల్ ఫీజు వసూలు చేస్తూ భక్తులను ఇబ్బంది పెడుతున్నారు. అధికారులు పట్టించుకోకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అక్రమంగా వసూలు చేస్తున్న అధిక టోల్ ఫీజు గురించి ఎవరికి ఫిర్యాదు చేయాలో తెలియక తలలు పట్టుకుంటున్నారు.

శుక్రవారం అహెూబిలంలో పార్వేటోత్సవం ప్రారంభమైంది. స్వామివారు తన వివాహానికి ప్రజలను ఆహ్వానించడానికి గ్రామాలకు బయలుదేరారు. ఈ కార్యక్రమాన్ని చూడటానికి కర్నూలు జిల్లాతో పాటు తమిళనాడు వంటి ఇతర ప్రాంతాల నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చారు. దీంతో అహెూబిలం పరిసర ప్రాంతాలు కిక్కిరిసిపోయాయి. చాలామంది భక్తులు తమ వ్యక్తిగత వాహనాల్లో వచ్చారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని టోల్గేట్ నిర్వాహకులు నిబంధనలకు విరుద్ధంగా ఎక్కువ డబ్బులు వసూలు చేస్తున్నారు. సాధారణంగా పంచాయతీ నిర్ణయించిన ప్రకారం ఆటోకు రూ.75, కారుకు రూ.100, లారీ లేదా బస్సుకు రూ.150 టోల్ ఫీజు వసూలు చేయాలి. కానీ



సిబ్బంది మాత్రం తమకు నచ్చినంత వసూలు చేస్తూ భక్తులను వేధిస్తున్నారు. ఈ క్రమంలో శుక్రవారం పార్వేటోత్సవానికి హాజరైన భక్తుల కార్లకు రూ.200 చొప్పున టోల్ ఫీజు వసూలు చేశారు. ఇదేమని ప్రశ్నిస్తే నిర్వాహకులు సరిగా సమాధానం చెప్పడం లేదు. వాహనదారులకు ఇచ్చే రసీదులపై పంచాయతీ ముద్రలు కూడా లేవు. ఏ వాహనానికి ఎంత రుసుము ఉంటుందో తెలిపే ధరల బోర్డును కూడా అక్కడ ఏర్పాటు చేయలేదు. దీంతో నిర్వాహకులు అడిగినంత డబ్బులు భక్తులు చెల్లించాల్సి వస్తోంది. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శి సుదర్శన్రెడ్డి మాట్లాడుతూ, "ఈ విషయం మా దృష్టికి రాలేదు. పరిశీలించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటాం" అని తెలిపారు.

# సినిమా



## ఆస్తులన్నీ పోగొట్టుకున్నా..

ప్రముఖ దర్శకుడు పూరి జగన్నాథ్ తన జీవితంలోని ఆటుపోట్ల గురించి, ముఖ్యంగా ఆర్థిక సమస్యల సమయంలో ఎదుర్కొన్న అనుభవాల గురించి చాలా సందర్భాల్లో బయటపెట్టారు. జీవితంలో ఎన్నో ఆస్తులు సంపాదించి, కోల్పోయిన రోజులను ఆయన గుర్తుచేసుకున్నారు. ఒకానొక దశలో తన దగ్గర ఏమీ లేవని, లక్ష కూడా లేదని వెల్లడించారు. అలాంటి క్లిష్ట సమయంలో తాను చాలా సైలెంట్‌గా, ఒక రకంగా "హ్యాపీగా" ఫీల్ అయ్యానని, ఎందుకంటే తన చుట్టూ ఎవరూ లేరని అన్నారు. అయితే, బాధ ఉన్నా, సున్నా నుంచి మళ్లీ పని చేసుకోవాలనే స్ఫూర్తి కూడా కలిగిందని చెప్పారు. ఆర్థికంగా కష్టాల్లో ఉన్నప్పుడు తనకు అండగా నిలిచిన వ్యక్తి తన భార్య మాత్రమేనని పూరి జగన్నాథ్ స్పష్టం చేశారు. చిత్ర పరిశ్రమ నుంచి ఎలాంటి మద్దతు లభించలేదని, బ్లాక్‌బస్టర్‌లు ఇచ్చి ఎంతో మంది హీరోలను, నిర్మాతలను ఉన్నత స్థాయికి చేర్చినా, ఎవరూ తిరిగి తనను పట్టించుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం నీతి వాక్యాలు మాట్లాడతారే తప్ప, కష్టాల్లో నిలబడేవారు ఎవరూ ఉండరని అన్నారు. ఒకానొక సందర్భంలో రామ్ గోపాల్ వర్మ తన బిజినెస్‌మాన్ సినిమా కథ ఆలోచనతో సహాయపడ్డారని పూరి జగన్నాథ్ తెలిపారు.

తన కెరీర్‌లో ఎన్నో ఆస్తులు సంపాదించానని, కానీ వాటిని కోల్పోయి, జేబులో లక్ష రూపాయలు కూడా లేని దశను చూశానని వెల్లడించారు. అలాంటి అత్యంత క్లిష్టమైన ఆర్థిక పరిస్థితుల్లో తన ఆలోచనా తీరు ఎలా ఉందో వివరించారు. తాను చాలా సైలెంట్‌గా, ఒక రకంగా సంతోషంగానే ఉన్నానని, ఎందుకంటే ఆ సమయంలో తన చుట్టూ ఎవరూ ఉండరని, ఎవరూ తనను ఇబ్బంది పెట్టరని అన్నారు. అయితే, ఒక వైపు బాధ ఉన్నప్పటికీ, మళ్లీ సున్నా నుంచి పని చేసుకోవాలని, కొత్తగా స్టార్ట్ చేయాలనే దృఢ సంకల్పం తనకు కలిగిందని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో తనకు బాసటగా నిలిచి, "నువ్వు చేయగలవు" అని ధైర్యం చెప్పిన ఏకైక వ్యక్తి తన భార్య మాత్రమేనని పూరి జగన్నాథ్ చెప్పారు. తన కష్టకాలంలో ఎవరూ వెనక్కి తిరిగి "పూరి ఎలా ఉన్నావ్?" అని అడగలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

పరిశ్రమలో "ఎథిక్సు గురించి మాట్లాడతారే తప్ప, కష్టాల్లో నిలబడేవారు ఎవరూ ఉండరని పూరి జగన్నాథ్ విమర్శించారు. ఆయనకు సహాయం చేయమని తాను కోరడం లేదని, కానీ ఇది సాధారణంగా పరిశ్రమలో ఉండే పరిస్థితి అని తెలిపారు. ఒకానొక సమయంలో వర్మ తనకు సహాయం చేశారని, బిజినెస్‌మాన్ సినిమా కథ ఆలోచనను ఇచ్చారని పూరి జగన్నాథ్ గుర్తుచేసుకున్నారు. వర్మ తనకొకసారి ఫోన్ చేసి, ముంబైలో ఇప్పుడు డాన్ ఎవరూ లేరని, ఎవరైనా వచ్చి డాన్ అవ్వొచ్చని, దీని మీద కథ రాస్తావా అని అడిగారని, ఆ ఐడియాతోనే తాను బిజినెస్‌మాన్ సినిమాను రాశానని వివరించారు.





## చలికాలంలో పెరుగు తింటున్నారా..

పెరుగు.. ప్రతి భారతీయుడి భోజనంలో ముఖ్యమైన, ఉపయోగకరమైన ఆహారం. దాని శీతలీకరణ లక్షణాలు, జీర్ణక్రియకు ప్రయోజనకరమైన ప్రోబయోటిక్స్, శరీరానికి శక్తిని అందించే సామర్థ్యం కారణంగా దీనిని 'సూపర్ ఫుడ్'గా పరిగణిస్తారు. అయితే, చాలా మంది శీతాకాలంలో పెరుగును దూరం పెడుతుంటారు. పెరుగు చల్లగా ఉంటుంది.. కాబట్టి, దీనిని తినడం వల్ల జలుబు, దగ్గు వంటి సమస్యలు కలిగిస్తుందని నమ్ముతారు. కానీ, శీతాకాలంలో పెరుగు తినడం నిజంగా ఆరోగ్యానికి హానికరమా..? అది మిమ్మల్ని అనారోగ్యానికి గురి చేస్తుందా..? నిపుణులు చెబుతున్న అసలు వాస్తవం ఏంటో ఇక్కడ చూద్దాం

పెరుగు తినడం వల్ల కలిగే ప్రయోజనాలు:

పెరుగులో ప్రోటీన్, కాల్షియం, భాస్వరం, జింక్, విటమిన్లు డీ2, డీ12 ఉంటాయి. పెరుగు మంచి బ్యాక్టీరియాను కలిగి ఉంటుంది. ఇది శరీరానికి చేరిన తర్వాత ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి సహాయపడుతుంది. పెరుగు తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. ఇందులో విటమిన్లు ఉంటాయి. ఇవి రోగనిరోధక వ్యవస్థతో పాటు జుట్టు, చర్మాన్ని కూడా అందంగా చేస్తాయి. పెరుగు తినడం కడుపును చల్లగా ఉంచుతుంది. జీర్ణవ్యవస్థ బాగా పనిచేస్తుంది. ఇది చాలా తేలికగా ఉంటుంది. ఇది జీర్ణం కావడానికి సులభం. పెరుగు తినడం వల్ల ఎముకలు, దంతాలు బలపడతాయి. ఇందులో కాల్షియం కూడా ఎక్కువగా ఉంటుంది. అయితే, చలికాలంలో పెరుగు తినాలా వద్దా?:

పెరుగు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుందని పోషకాహార నిపుణులు అంటున్నారు. దీన్ని తినడం వల్ల శరీరానికి చాలా ప్రయోజనాలు ఉన్నాయి. కాబట్టి, మీరు దీన్ని ఎప్పుడైనా తినవచ్చు. శీతాకాలం, వేసవి కాలం సీజన్ ఏదైనా సరేపెరుగు హానికరం కాదు. కానీ, మీరు పెరుగు తినడానికి సరైన సమయం తెలుసుకోవాలి. ప దీనికి సరైన సమయం లంచ్ టైమ్. రాత్రిపూట పెరుగు తినడం హానికరం. పెరుగు చల్లగా ఉంటుంది. కాబట్టి, రాత్రిపూట తినడం వల్ల జలుబు, దగ్గు సమస్య వేదించే అవకాశం ఉంది. పెరుగు తిన్న వెంటనే నీళ్లు తాగకూడదు. కనీసం ఐదు నుంచి 10 నిమిషాలు గ్యాప్ తర్వాత తీసుకోండి. మీకు ఇప్పటికే జలుబు, దగ్గు ఉంటే పెరుగు తినడం మానుకోండి.


పెరుగు ఇతర ఆరోగ్య ప్రయోజనాలు:

పెరుగులోని ప్రోబయోటిక్స్ మీ ప్రేగులోని బ్యాక్టీరియాను సమతుల్యం చేస్తాయి. ఆహారం ఎక్కువగా తిన్న తర్వాత పెరుగు తినటం వల్ల ప్రత్యేకంగా సహాయపడుతుంది. రాత్రి సమయంలో మీ జీవక్రియ రేటు నెమ్మదిస్తుంది. కాబట్టి, పెరుగు మీ జీర్ణక్రియను సజావుగా ఉంచడంలో సహాయపడుతుంది. ఆమ్లత్వం, ఉబ్బరం, నిద్రలేమి సమస్యలను దూరం చేస్తుంది.

పెరుగులో ప్రోటీన్ అధికంగా ఉంటుంది. కేలరీలు తక్కువగా ఉంటాయి. ఇది మిమ్మల్ని ఎక్కువసేపు కడుపు నిండి ఉండేలా చేస్తుంది. బరువును నియంత్రించుకోవడానికి ప్రయత్నించే వారికి పెరుగు సరైన ఎంపిక అవుతుంది.

పెరుగు రోగనిరోధక వ్యవస్థకు పునాది వేస్తుంది. రాత్రిపూట పెరుగు తినడం వల్ల మీ శరీరం విశ్రాంతి తీసుకుంటున్నప్పుడు మంచి బ్యాక్టీరియా నిరంతరం సరఫరా అవుతుంది. ఇది డీటాక్స్‌కు సహాయపడుతుంది. మరుసటి రోజుకు మిమ్మల్ని బాగా సిద్ధం చేస్తుంది.

పెరుగు వంటి పులియబెట్టిన పాల ఉత్పత్తులు చర్మ ఆరోగ్యంతో బాగా ముడిపడి ఉంటాయి. పెరుగులోని పోషకాలు, యాంటీఆక్సిడెంట్లు రాత్రిపూట శరీరం సహజ పునరుత్పత్తి ప్రక్రియకు సహాయపడతాయి. అయితే, లాక్టిక్ ఆమ్లం విషాన్ని సున్నితంగా తొలగిస్తుంది. ఫలితంగా, చర్మ కణాలు లోపలి నుండి పోషణ పొందుతాయి. ఉదయం మీరు తాజాగా కనిపిస్తాయి.



## ప్లాస్టిక్ కోడి గుడ్లను ఎలా గుర్తించాలో తెలుసా?

ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలు కలిగించే కోడి గుడ్లపై ఎప్పుడూ ఏదో ఒక రూమర్ వస్తూనే ఉంటుంది. గత కొద్ది రోజులుగా సోషల్ మీడియా వీడియోల్లో ప్లాస్టిక్ లేదా నకిలీ కోడి గుడ్ల గురించిన సందేహాలు వైరల్ అవుతున్నాయి. దీనికి సంబంధించిన భయం పెరుగుతున్న నేపథ్యంలో నకిలీ గుడ్లను అసలు గుడ్లతో ఎలా వేరు చేసుకోవచ్చో తెలుసుకోవడం ఇప్పుడు చాలా అవసరంగా మారింది.

నకిలీ గుడ్లు అంటే ఏమిటి?

"నకిలీ గుడ్లు" లేదా "ప్లాస్టిక్ గుడ్లు" అనేది రసాయనాలు లేదా రిజిన్ వంటి సరిపోయే పదార్థాలతో తయారుచేసిన కృతిమ ఉత్పత్తి. ఇవి నిజమైన ప్రధాన భాగం (యోల్క్/వైట్) లేకుండా ఉండే అవకాశముంది. కానీ, మార్కెట్లో పెద్ద మొత్తంలో ఇవి కనిపించడం సాధారణంగా జరగదు. చాలా సందర్భాల్లో తక్కువ భద్రత లేదా నెమ్మదిగా పెస్ట్‌షెల్ఫ్ పొందిన గుడ్లు కూడా నకిలీగా అనిపిస్తాయి.

కోడి గుడ్డు పగల్చకుండా కింది కొన్ని పద్ధతుల ద్వారా అసలైనవి తెలుసుకోవచ్చు.

1. షేక్ టెస్ట్ గుడ్డును చెవికి దగ్గర పెట్టి నెమ్మదిగా షేక్ చేస్తే.. నిజమైన గుడ్డు.. రెండు భాగాల (యోల్క్ ఌ వైట్) మధ్య ఇది పెద్దగా శబ్దం ఇవ్వదు. ప్లాస్టిక్/నకిలీగా అనిపిస్తుంటే మీకు లోపలి ద్రవం "ప్లగు లాగా శబ్దం చేయవచ్చు.
2. షెల్ ఫీల్/టెక్స్చర్ పరిశీలన నిజమైన గుడ్డు షెల్ సాధారణంగా కొంచెం గరుకుగా ఉంటుంది. చాలా చాలా మెత్తగా, పాలిష్డ్, మండలు లాగ ఉన్నట్లుగా అయితే ఇది కృత్రిమంగా అనిపించవచ్చు.

## టీమిండియా 5 ఏళ్ల రికార్డు మటాష్ అవుతుందా?

భారత్, న్యూజిలాండ్ జట్ల మధ్య జరుగుతున్న వన్డే సిరీస్ ఇప్పుడు క్లైమాక్స్‌కు చేరుకుంది. రేపు (ఆదివారం, జనవరి 18) ఇండోర్‌లోని హోల్కర్ స్టేడియంలో జరగబోయే మూడో వన్డే ఇరు జట్లకు చావో రేవో లాంటిది. వడోదరలో జరిగిన మొదటి మ్యాచ్‌లో టీమిండియా గెలవగా, రాజ్‌కోట్‌లో జరిగిన రెండో వన్డేలో కివీస్ పుంజుకుని సిరీస్‌ను 1-1తో సమం చేసింది. దీంతో రేపటి మ్యాచ్‌లో గెలిచిన వారే సిరీస్ విజేతలుగా నిలుస్తారు. మరి టీమిండియా తన కోటను కాపాడుకుంటుందా? లేక న్యూజిలాండ్ చరిత్ర సృష్టిస్తుందా? అన్నది ఉత్కంఠగా మారింది.

భారత జట్టుకు తన సొంత గడ్డపై తిరుగులేని రికార్డు ఉంది. మార్చి 2019 తర్వాత ఇప్పటివరకు టీమిండియా స్వదేశంలో ఒక్క వన్డే సిరీస్ కూడా ఓడిపోలేదు. అప్పట్లో ఆస్ట్రేలియాపై తలపడినప్పుడు మాత్రమే సిరీస్ కోల్పోయింది. అయితే ఇప్పుడు ఆ ఐదేళ్ల నాటి అజేయ రికార్డుకు ముప్పు పొంచి ఉంది. అటు న్యూజిలాండ్ జట్టుకు కూడా ఇది చారిత్రాత్మక అవకాశం. 1989 నుంచి కివీస్ జట్టు భారత్‌లో పర్యటిస్తున్నప్పటికీ, ఇక్కడ ఒక్క వన్డే సిరీస్ కూడా గెలవలేదు. ఒకవేళ రేపు గెలిస్తే, కివీస్ కెప్టెన్, జట్టు చరిత్ర పుటల్లోకి ఎక్కుతారు.

టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌కు ఇది అగ్నిపరీక్ష. ఆయన బాధ్యతలు చేపట్టిన తర్వాత భారత జట్టు కొన్ని చేదు జ్ఞాపకాలను చవిచూసింది. శ్రీలంకలో వన్డే సిరీస్ ఓడిపోవడం, స్వదేశంలో టెస్టు మ్యాచ్‌ల్లో పరాజయం పాలవ్వడం వంటివి గంభీర్ నాయకత్వంపై విమర్శలకు తావిచ్చాయి. రేపు గనుక సిరీస్ చేజారితే, గంభీర్ ఖాతాలో మరో అవాంఛిత రికార్డు చేరుతుంది. కాబట్టి కోచ్‌గా ఆయన రేపటి మ్యాచ్‌ను చాలా సీరియస్‌గా తీసుకుంటున్నారు.

రెండో వన్డేలో భారత్ ఓటమికి ప్రధాన కారణం న్యూజిలాండ్ బ్యాటర్ డారిల్ మిచెల్ సెంచరీ మాత్రమే కాదు, మధ్య ఓవర్లలో భారత స్పిన్నర్లను కివీస్ సమర్థవంతంగా ఎదుర్కోవడం. ముఖ్యంగా భారత బ్యాటర్లు కూడా స్పిన్ బౌలింగ్‌లో తడబడుతున్నారు. స్ట్రైక్ రొటేట్ చేయడంలో విఫలమవుతూ అనవసర ఒత్తిడికి గురవుతున్నారు. ఇండోర్ స్టేడియం బౌండరీలు చాలా చిన్నవి. ఇక్కడ బౌలర్లకు సహాయం చాలా తక్కువగా ఉంటుంది. కాబట్టి బ్యాటర్లు రెచ్చిపోవడం ఖాయం. ఇలాంటి పరిస్థితుల్లో స్పిన్నర్ల పాత్రే కీలకం కానుంది.

భారత బ్యాటింగ్ లైనప్ చాలా పటిష్టంగా ఉన్నప్పటికీ, ఫీల్డింగ్, బౌలింగ్‌లో చిన్న తప్పులు జరిగినా భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు. కివీస్ జట్టు అటాకింగ్ గేమ్ ఆడుతోంది. ఇరు జట్లూ సమ ఉజ్జీలుగా కనిపిస్తుండటంతో క్రికెట్ అభిమానులకు రేపు పసందైన వినోదం గ్యారెంటీ. భారత ఆటగాళ్లు ఒత్తిడిని అధిగమించి ఆడితేనే ఈ సిరీస్ మన సొంతమవుతుంది.

చెల్లించుకోక తప్పదు. కివీస్ జట్టు అటాకింగ్ గేమ్ ఆడుతోంది. ఇరు జట్లూ సమ ఉజ్జీలుగా కనిపిస్తుండటంతో క్రికెట్ అభిమానులకు రేపు పసందైన వినోదం గ్యారెంటీ. భారత ఆటగాళ్లు ఒత్తిడిని అధిగమించి ఆడితేనే ఈ సిరీస్ మన సొంతమవుతుంది.



## ఓవర్ యాక్షన్ చేస్తే ఊరుకుంటారా?

పాకిస్థాన్ క్రికెటర్లకు ఈ మధ్య కాలం అస్సలు కలిసి రావడం లేదు. ఆస్ట్రేలియాలో జరుగుతున్న బిగ్ బాష్ లీగ్ నుంచి బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్ వరకు ఎక్కడ చూసినా పాక్ ఆటగాళ్లకు అవమానాలే ఎదురవుతున్నాయి. తాజాగా బంగ్లాదేశ్ లీగ్‌లో పాకిస్థాన్ ఓపెనర్ సాహిబ్జాదా ఫర్హాన్ చేసిన ఓ అత్యుత్సాహం ఇప్పుడు సోషల్ మీడియాలో నవ్వులపాలు చేస్తోంది. బౌలర్‌ను వెక్కిరించబోయి తనే బలికావడమే కాకుండా, ప్రత్యర్థి బౌలర్ చేతిలో ఘోరమైన అవమానాన్ని ఎదుర్కోవాల్సి వచ్చింది.

బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్‌లో రాజ్‌షాహి వారియర్స్ తరపున ఆడుతున్న సాహిబ్జాదా ఫర్హాన్, సిల్హెట్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో వింతగా ప్రవర్తించాడు. ఇన్నింగ్స్ నాలుగో ఓవర్‌లో బంగ్లాదేశ్ బౌలర్ రుయెల్ మియా వేసిన బంతిని ఫర్హాన్ డిఫెండ్ చేశాడు. బంతి బౌలర్ దగ్గరకు వెళ్లగానే, ఫర్హాన్ తన చేతిని ముఖం ముందుకు తెచ్చి హాలీవుడ్ రెజ్లర్ జాన్ సీనా స్టైల్లో యు కాంట్ సీ మీ అంటూ బౌలర్‌ను వెక్కిరించాడు. తనేదో తోపు బ్యాటర్ లాగా బౌలర్‌ను కించపరిచేలా ప్రవర్తించడం స్టేడియంలో ఉన్న వారందరినీ ఆశ్చర్యపరిచింది.

ఫర్హాన్ చేసిన ఈ వెటకారానికి రుయెల్ మియా సరైన సమాధానం ఇచ్చాడు. మరుసటి బంతికే ఫర్హాన్ భారీ షాట్ కొట్టబోయి షార్ట్ థర్డ్ మ్యాన్ ఫీల్డర్ కు క్యాచ్ ఇచ్చి అవుటయ్యాడు. కేవలం 12 బంతుల్లో 14 పరుగులు చేసిన ఫర్హాన్, తల పట్టుకుని పెవిలియన్ వైపు నడిచాడు. అయితే ఇక్కడ అసలైన ట్విస్ట్ బౌలర్ సెలబ్రేషన్. వికెట్ తీసిన రుయెల్ మియా, దూకుడుగా ప్రవర్తించకుండా టీమిండియా స్పిన్నర్ యుజ్వేంద్ర చహల్ ఫేమస్ స్టైల్లో మైదానంలో పడుకుని వింతగా సెలబ్రేట్ చేసుకున్నాడు. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది.

కేవలం ఫర్హాన్ మాత్రమే కాదు, ఇతర పాక్ స్టార్లు కూడా విదేశీ లీగ్ లలో విమర్శల పాలవుతున్నారు. బిగ్ బాష్ లీగ్‌లో షాహీన్ అఫ్రిదీ ఒకే ఓవర్‌లో రెండు బీమర్లు వేసి బౌలింగ్ నుంచి నిషేధానికి గురయ్యాడు. అటు మహ్మద్ రిజ్వాన్ నెమ్మదిగా ఆడుతున్నాడని కెప్టెన్ అతడిని రిటైర్డ్ అవుట్ చేయగా, బాబర్ ఆజంకు సింగిల్ ఇచ్చేందుకు స్టీవ్ స్మిత్ నిరాకరించడం పెద్ద దుమారం రేపింది. పాక్ ఆటగాళ్ల ప్రవర్తన, వారి ఆటతీరు చూస్తుంటే.. "తినడం, పడుకోవడం, అవమానపడటం.. మళ్ళీ రిపీట్ చేయడం" అన్నట్లుగా మారిపోయిందని నెటిజన్లు ట్రోల్ చేస్తున్నారు.



Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at H.No. 1-94, Nekunampuram, Pokur, Prakasam, Andhra Pradesh - 523113. Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2843. Ph:9849707349 email:kvp6858@gmail.com